కుమ్మరి కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

కార్తీక వనభోజన మహోత్సవంలో సంఘం నేతలు



మన్సూరాబాద్ : కుమ్మరి కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కుమ్మర శాలివాహన ప్రజాపతి సంఘం తూర్పు హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు తీగుళ్ల యాదగిరి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్‌లోని ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ కుమ్మరి కులస్తులలో విద్యావంతులైన వారు మరికొందరు ఎదిగేలా తోడ్పడాలని కోరారు. రాజకీయాల్లోనూ వీరు రాణించాలని అభిలషించారు. ఈ సందర్భంగా సిల్వెరి అశిక భరతనాట్యం, మ్యాజిక్ షో, దాండియా ఆటపాటలతో సందడి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి కుమ్మరి కులస్తులు భారీగా పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, ఐక్యత కోసం పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి నారాయణ, కోశాధికారి సిర సవాడ అంజయ్య, కార్యవర్గ సభ్యులు ఎ.సూర్యనారాయణ, శివప్రసాద్, చంద్రశేఖర్, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో..

ఆసరా సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో మహవీర్ హరిణి వనస్థలి జాతీయ పా ర్కులో ఆదివారం నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, అరుణ సురేందర్‌యాదవ్ హాజరయ్యారు.

- అనన్య ఎకో టూరిజం రీసార్ట్‌లో కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి రామ్మోహన్‌రావు, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ పుల్లెల గోపిచంద్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర్‌రావు, వైద్యురాలు కోడె సుచరిత హాజరయ్యారు.





శివమెడపై గాయాలు

పిక్కలను కాదు.. గొంతును కొరుకుతున్నాయ్!

- వీధి కుక్కల విజృంభణ
- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



మాధవనగర్ కాలనీలో కుక్కల స్వైర విహారం

చికిత్స పొందుతున్న వినేష్



శుభోదయ కాలనీలోని ఓ ఇంటి ముందు తిష్ట వేసిన కుక్కల గుంపు

చంపాపేట: కాలనీ, బస్తీల్లో వీధి కుక్కల విజృంభణతో బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. ఒంటరిగా బయటకు వెళ్తే కుక్కకాటుకు గురై ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితి చంపాపేట డివిజన్‌లో తరచూ జరుగుతోంది. డివిజన్ పరిధిలోని మాధవనగర్, శుభోదయ, కటకోనికుంట, హరిజన బస్తీ, రెడ్డి బస్తీ, ఎస్‌జీఆర్, దుర్గాభవానీనగర్ కాలనీల్లో వీధి కుక్కల స్వైరవిహారం ఎక్కువైంది. రోజుకొక కాలనీలో కుక్కకాటు బారిన పడి లబోదిబో అంటూ ఆసుపత్రులకు వెళ్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది.

మచ్చుకు కొన్ని..

- శనివారం రాత్రి కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని మాధవనగర్ కాలనీ రోడ్ నెం- 07లో శివ అనే చిన్నారి తన ఇద్దరి స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్నారు.అక్కడే కాపుకాసిన కుక్కల గుంపు ఒక్కసారిగా శివపై దాడిచేసి ఏకంగా గొంతు కొరకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మిగిలిన ఇద్దరు ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు.
- అదే కాలనీ రోడ్ నెం-01లో వినేష్ అనే చిన్నారి తన ఇంటి గేటు తలుపు తీసి బయటకు వెళ్తుండగా అక్కడే తిష్టవేసి ఉన్న వీధి కుక్కలు వినేష్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపర్చాయి. ప్రస్తుతం ఆ చిన్నారులిద్దరూ స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
- కటకోనికుంట కాలనీలో వెంకటేశ్వర్లు తన బైక్‌పై వెళ్తుండగా కుక్కల గుంపు వెంబడించడంతో బెంబేలెత్తిన ఆయన బైకు అదుపు తప్పి కిందపడి గాయాలపాలయ్యాడు.

తరచూ ఆస్పత్రులకు..

డివిజన్ పరిధిలోని పలు కాలనీవాసులు కుక్కకాటు బారిన పడి ఇంజక్షన్ కోసం తరచూ ఆస్పత్రులకు వెళ్లడం పరిపాటిగా మారింది. కుక్కల బారి నుంచి కాపాడాలని ఆయా కాలనీవాసులు పలుమార్లు సంబంధిత అధికారులతో మొర పెట్టుకున్నా తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ఆయా కాలనీల్లో భయాందోళనకు గురి చేస్తున్న కుక్కలను తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వెంటాడి కరుస్తున్నాయి..



కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. బయటకు వెళ్లాలంటేనే భయమేస్తోంది. ఎక్కువ సంఖ్యలో పిచ్చికుక్కలే ఉన్నాయి. కాటు వేశాయంటే ఆసుపత్రిలో చేరాల్సిందే. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి కుక్కకాటు నుంచి విముక్తి కల్పించాలి.

– హన్మంతరెడ్డి మాధవనగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు

ఫిర్యాదు చేసినా లాభం లేదు..



కుక్కల సమస్యపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సిబ్బంది వచ్చి నామమాత్రంగా పట్టుకొని వదిలేస్తున్నారు. ఓ కాలనీలో పట్టుకున్న కుక్కలను మరో కాలనీలో వదిలేస్తున్నారు. దీంతో కుక్కల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఉన్నతాధికారులు చర్యలు చేపడితేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోంది.

–ఎరవెల్లి శివకుమార్ చారి, కటకోనికుంట

కుక్కలను తరలించాలి..



కుక్కల స్వైర విహారంతో బయటకు వెళ్లాలంటేనే భయమేస్తోంది. ఇళ్లలో ఒంటరిగా ఉన్న పసిపాపలపై కూడా దాడులకు పాల్పడుతున్నాయి. కుక్కల స్వైర విహారంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా లాభం లేకుండా పోయింది. మేమేం పాపం చేశాం... మాపై ఇంత నిర్లక్ష్యమా. భయాందోళనకు గురి చేస్తున్న కుక్కల బెడద నుంచి కాపాడాలి.

–గోపాల్ ముదిరాజ్, కర్మన్‌ఘాట్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



గ్యార క్రాంతి

నాగోలు: విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందన లేదన్నారు. ఇంత వరకు విద్యాశాఖమంత్రి లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదన్నారు.ప్రభుత్వం స్పందించి స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామన్నారు.

ఆహ్వానం



ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న విజయ్‌కుమార్

మన్సూరాబాద్: ఈ నెల 9న రాజమహేంద్రవరంలో శ్రీకళావేదిక ఆధ్వర్యంలో గోదావరి కవితోత్సవం, 141వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సంస్థ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబ విజయకుమార్, టీపీసీసీ ప్రతినిధి, కాంగ్రెస్ సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత సంస్థగా పేరొంది, సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. కవి సమ్మేళనానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు.

దళిత క్రైస్తవులను ఆదుకోవాలి

చంచల్‌గూడ: క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న దళితులను ప్రభుత్వం ఆదుకోవాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షుడు మస్కు జాన్సన్ డిమాండ్ చేశారు. ఇతర మతాల్లోకి వెళ్లిన దళితులకు ఎస్సీ హోదా వర్తింస్తుందా లేదా అనే అంశంపై విచారణ కొనసాగుతుంది. ఈ కమిటీకి మాజీ సుప్రీం కోర్టు జస్టిస్ కేజీ బాలకృష్ణన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆయనను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. మతం మారిన దళితులకు ఎస్సీ హోదా కొనసాగేలా అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగడుతున్నట్లు ఆయన తెలిపాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ను సవరించాలని, దళిత క్రిస్టియన్‌లకు ఎస్సీ హోదా రద్దు కాకుండా చూడాలని ఛైర్మన్‌తో విన్నవించామన్నారు.

బీసీలు రాజ్యాధికారానికి పోరాడాలి



మన్సూరాబాద్: బీసీలు రాజ్యాధికారానికి పోరాటం చేయాలని మాజీ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు పిలుపునిచ్చారు. మిర్యాలగూడలో జరుగుతున్న బీసీ గర్జన సభకు ఎల్‌బీనగర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే, డా.బీఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మార్చుకున్నాయని, బీసీల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా చైతన్యమై రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, రాజు, కేవీగౌడ్, కొండలగౌడ్, చెన్న శ్రీకాంత్, రఘురామ్‌నేత, వేణుకుమార్, వెంకటేష్, అశోక్, వాసుదేవ్ పాల్గొన్నారు.

యాదాద్రి కలెక్టర్ హనుమంతరావుకు సన్మానం



దిల్‌సుఖ్‌నగర్: యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.హనుమంతరావును ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ రామచంద్రరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. రామచంద్రరావు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా చేపట్టే అనేక సామాజిక సేవ కార్యక్రమాలను హనుమంతరావుకు వివరించామన్నారు. ట్రస్ట్ ద్వారా చేపడుతున్న అనేక సేవ కార్యక్రమాలు పేదలకు మరింత చేరువ అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, మంకార్ మధుసూదన్‌రావు, ఎస్. శ్రీనివాస్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై డీజీపీకి ఫిర్యాదు చేస్తాం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో సర్వేనెంబర్ 9/1లో ఉన్న స్థలంలో పీ.వీ హనుమంత్‌రావు ఫ్యామిలీ నుంచి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ 1981లో 2 ఎకరాల స్థలం కొనుగోలు చేసి అప్పటి నుంచి కబ్జాలో ఉన్నారని ఇప్పుడు కొంత మంది తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని ఈ విషయంలో త్వరలోనే డీపీజీ ఫిర్యాదు చేస్తామని బాధితుల తరపున రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పొగాకు రామాకాంత్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న స్థలంలో అమృతనగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తప్పుడు సర్వే నెంబర్‌తో డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా చొరబడి స్థలం కబ్జా చేస్తున్నారని ఈ విషయమై ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ స్థలం కబ్జాపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బోరబోయిన యాదగిరి, బాధితులు సయ్యద్ అజీపాషా, మహ్మద్ అజిముద్దిన్, రామకృష్ణరావు పాల్గొన్నారు.

3,27,067 ఇళ్లు.. 2400 మంది సిబ్బంది

- ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు పూర్తి
- సర్వే పూర్తయిన ఇళ్లకు స్టిక్కర్లు
- విధుల్లో ఉపాధ్యాయులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు



ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో ఇంటింటి సమగ్ర కులగణన సర్వేకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సర్వేలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల, విద్యా, ఉపాధి వంటి అంశాలను సేకరించనున్నారు.మూడు సర్కిళ్ల పరిధిలో సుమారుగా 9,81,202 జనాభా ఉన్నట్లు అధికారులు లెక్కలు వేశారు. ఇందులో సుమారుగా 3,27,067 ఇళ్లు ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం సర్వే చేసేందుకు 2,181 మంది ఎన్యుమరేటర్లు 219 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఈ నెల 6 నుంచి 30 వరకు నిర్వహించే సర్వే కోసం అన్ని ఏర్పాటు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సర్వేలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలతో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. ఈ సర్వేలో పాల్గొంటున్న సిబ్బంది సర్వే పూర్తయిన ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తారు. కులాల ప్రస్తావనతో పాటు విద్యార్హత, చరాస్తులు, మాతృభాష, రేషన్ కార్డు, తాగు నీరు, ఇంటి విస్తీర్ణం, విద్యుత్, తది తర వివరాలు కూడా సేకరించనున్నారు.

సర్కిళ్ల వారీగా వివరాలు ఇలా..

వార్డు	ఇళ్ల సంఖ్య	జనాభా	ఎన్యుమరేటర్లు	సూపర్‌వైజర్లు
నాగోలు	22,855	68,566	152	15
మన్సూరాబాద్	23,411	70,233	156	16
హయత్‌నగర్	23,669	71,008	158	16
బీఎన్‌రెడ్డినగర్	27,521	82,562	183	18
వనస్థలిపురం	23,515	70,545	157	16
హస్తినాపురం	24,301	72,902	162	16
చంపాపేట	27,387	82,162	183	18
లింగోజిగూడ	26,333	78,999	176	18
సరూర్‌నగర్	27,768	83304	185	19
ఆర్కేపురం	27,465	82,396	183	18
కొత్తపేట	24,762	74, 287	165	17
చైతన్యపురి	23,215	69,644	155	15
గడ్డిఅన్నారం	24,865	74,594	166	17
మొత్తం	3,27,067	9,81,202	2,181	219

మీ ఇళ్లకు నాదీ భరోసా : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: మూసీ ప్రక్షాళన విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించారు. చైతన్యపురి డివిజన్‌లోని ద్వారాకాపురం కాలనీలో మూసీ బాధితులతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, బుల్డోజర్లతో పేద ప్రజలకు అన్యాయం చేస్తానంటే ఊరుకోబోమని మీ ఇళ్లకు నాది భరోసా అన్నారు. రేవంత్ సర్కార్ తమ ఇళ్లను ఎప్పుడు కూల్చుతుందో అని కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటున్నారన్నారు. అధికారులు మార్కింగ్ చేసినా ఎలాంటి నష్టం జరగనివ్వనని అన్ని పార్టీలను కలుపుకుని పేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, నాయకులు మహేష్‌యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది, లక్ష్మినారాయణ, మోహన్‌రాజ్, అజయ్, రమణారెడ్డి పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి..

వనస్థలిపురం: వనస్థలిపురం తూర్పు కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనస్థలిపురం రాజప్పనగర్ కాలనీలో వనస్థలిపురం తూర్పు కాలనీల జేఏసీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శ్రవణ్‌కుమార్,లక్ష్మణ్‌రెడ్డి, శ్రీనివాస్, దివాకర్, సూర్యనారాయణ ఉన్నారు.

రాత్రి వేళల్లో సంచరిస్తే చర్యలే..

సైదాబాద్: రాత్రి వేళల్లో సంచరించే, నిర్మానుష్య ప్రాంతాల్లో గుమిగూడే వారిపై చర్యలు తీసుకుంటామని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ హెచ్చరించారు. ఆదివారం సైదాబాద్ పోలీ స్ స్టేషన్‌లో జోన్ పరిధిలోని ముస్లిం మతపెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు ఏరియాలలో గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకో వాలని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల్లో గస్తీ పెంచుతామని డీసీపీ తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ స్వామి, ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

పార్కుల్లో వసతుల కల్పనకు కృషి



పార్కులో పర్యటిస్తూ వాకర్స్‌తో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: వాకర్స్‌కు ఇబ్బందులు లేకుండా పార్కులో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సచివాలయనగర్‌లోని హెచ్ఎండీఏ పార్కు, గౌతమ్‌బుద్ధ పార్కుల్లో ఆదివారం ఆయన పర్యటించి వాకర్స్‌తో సమస్యలపై ఆరా తీశారు. పార్కులో వీధి దీపాలు, టాయిలెట్స్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ తదితర సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతానన్నారు. పార్కులో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్పొరేటర్ వెంట రామకృష్ణ, జగన్‌మోహన్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు, శరత్, చందు,సీతార్‌హారా, సుధీర్, రాంరెడ్డి గోపాల్ ఉన్నారు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగుల అందజేత

హస్తినాపురం: ఆటోలో మరిచిపోయిన బ్యాగులను సదరు మహిళకు అప్పగించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. ఆదివారం సుమాంజలి అనే మహిళ హయత్‌నగర్‌లో ఆటోను బుక్‌చేసుకుని వనస్థలిపురంలోని పిస్తాహౌస్ హోటల్ దగ్గర దిగి ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించి బ్యాగులు తీసుకోకుండా దిగి పోయింది. కాసేపటి తర్వాత గుర్తుకు రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్పందించిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ రాజేశ్ ఫోన్ పే ఐడీ ద్వారా ఆటో డ్రైవర్ ఫోన్ నంబర్ గుర్తించి ఫోన్ చేయగా ఆటో డ్రైవర్ రమేశ్ వెంటనే వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆటోలో మరిచిపోయిన రెండు బ్యాగులను అప్పగించారు. పోలీసులు ఫోన్ చేసేంత వరకు తన ఆటోలో బ్యాగులు ఉన్నట్లు తెలియదని రమేష్ తెలిపాడు. మూడున్నర తులాల బంగారు చైన్, ఒక ల్యాప్‌ట్యాప్ ఉన్న బ్యాగులను అప్పగించినందుకు ఆటో డ్రైవర్‌ను సన్మానించారు.

కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంత్రిని కలిసిన కమిటీ సభ్యులు

నాగోలు: రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కాపు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం మంత్రి కొండ సురేఖను ఆమె నివాసంలో కలిసి కాపు కార్పొరేషన్ గురించి చర్చినట్లు తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సభ్యులు వెల్లడించారు. ఏసుబాబు, విజయ రంగ, వెంకటరమణమూర్తి, ఉదయ భాస్కరరావు, మురళీకృష్ణ, ప్రభావతి సత్యనారాయణ, దుర్గారావు పాల్గొన్నారు.



సరస్వతినగర్‌కాలనీకి చెత్తరిక్షా అందజేత

మన్సూరాబాద్: చెత్త, వ్యర్థాలను ఇళ్ల వద్దకు వచ్చే స్వచ్ఛ రిక్షాలకు ఇవ్వాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ చెత్త రిక్షాను డివిజన్ పరిధి సరస్వతినగర్‌కాలనీకి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయరాద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

దిల్‌సుఖ్‌నగర్: శ్రీరామకృష్ణాపురం డివిజన్‌లోని హరిపురికాలనీ పార్క్‌లో కాలనీ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు డాక్టర్ హిమబిందు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జనార్ధన రావు, కృష్ణారావు, మురళి, ప్రభాకర్ రెడ్డి, సరస్వతి, లక్ష్మి, రుక్మిణి పాల్గొన్నారు.

రాజ్యసభలో బీసీ గళం వినిపించాలి

చంచల్‌గూడ: బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాజ్యసభలో సభ్యులందరూ గళం వినిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ యాదవ్ రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాహుల్‌యాదవ్, రవి కుమార్, రఘునాథ్‌గౌడ్ పాల్గొన్నారు.